జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
సంపుటి: 58 సంచిక: 14
స్థాపితం: 1930
3-4-1987
శుక్రవారం
12 పేజీలు రూపాయి

వారసత్వ బాంబు: దెబ్బతిన్న బాబు!

మా హైదరాబాదు విలేఖరి

తొలిదశలో ముసలం పుట్టింది అనేది వాస్తవం. ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు కుటుంబంలో రాజకీయ వారసులతో ప్రారంభమైన ఛిద్రాలను అంతమాట అనలేముగాని. మొత్తానికి అల్లుళ్ళ ఇద్దరిమధ్య ప్రారంభమైన విభేదాలు ఇప్పుడు రామారావు కుటుంబాన్ని రెండుగా చీల్చివేశాయా అని పలు రకాల అభిప్రాయం.

మొన్న మొన్నటివరకు తెలుగుదేశం పార్టీలోగాని, ప్రభుత్వంలోగాని 'నంబర్-టు' చంద్రబాబునాయుడుగారే ననేది జగద్విదితం. విరంచుల ప్రవృత్తి కలిగిన రామారావుకు వుండిన ఒకేఒక అంకుశం చంద్రబాబునాయుడు. రామారావు మాటంటే పార్టీలో, ప్రభుత్వంలో ఏ విధంగా చెల్లుతుందో, రామారావుకు బాబు మాటంటే అంత అనుల్లంఘనీయమైనది. రామారావు తీసుకున్న నిర్ణయాన్ని, బహిరంగంగా ప్రకటించ గలిగిన నిర్ణయాన్ని కూడా మార్చింప చగలిగిన ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు. అటు పార్టీ సమన్వయంగాని ప్రభుత్వవిధాన విషయంగాని 'బాబు చెప్తే గంతే' అనేంత బలమైన తిరుగులేని పలుకుబడిని రామారావుమీద చంద్రబాబు నాయుడు కలిగివుండినాడు. పెద్దల్లుడా, చిన్నల్లుడా అనేది తేల్చుకోవలసివచ్చినపుడు రామారావు చిన్నల్లుడైన చంద్రబాబు పక్షమే వహించేవాడు. తెలుగుదేశం పార్టీమీద, ప్రభుత్వంమీద, యమునికి కొడుకకూడా చెరుపలేనే పెత్తన నాయకుడు రామారావుమీద చంద్రబాబు

—కొరవ 7వ పేజీలో



ఉపమండలాలకు ఉపనాయకులే వ్యతిరేకం!

మా హైదరాబాదు విలేఖరి

"మార్పు" ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు ప్రియమైన పదం: సినిమాలలో వేషాలు మార్చినంత సులువుగా సుస్థిరమైన పాలనా వ్యవస్థలను మార్చిపారేయడం ఆయనకు గొప్పసరదా. మండలాలనుంచి మంత్రివర్గందాకా ఆయన ఇప్పటికెన్నో మార్పులుచేశారు. అయినా తనివితీరలేదేమో, పంచాయితీలమీద పడ్డారు.

పంచాయితీల వ్యవస్థ ప్రారంభం నుంచి, గ్రామస్థాయి స్వపరిపాలనకు, స్వయం నిర్ణయాధికారానికి అనుగుణంగా మార్పులు చెందుతూ, వస్తుండిన పంచాయితీలను, సమూలంగా మార్చిపారేసే ప్రయత్నంలో వున్నారాయన.

మండలాలకుతోడుగా ఉపమండలాలు సృష్టించడం ద్వారంగా ప్రభుత్వం సంకల్పిస్తున్న మార్పు. అయితే వీటిని ఉప మండలాలు అనడానికి వారు ఇష్టపడడం లేదు. "క్లష్టర్ ఆఫ్ విలేజస్" (గ్రామాల సముదాయం) లేదా 'వయబుల్ పంచాయత్'' (ఆర్థిక పుష్టి కలిగిన పంచాయితీ) అని పిలుస్తున్నారు. 4, 5 వేల జనాభా ప్రాతిపదికగా పంచాయతీలను విలీనం చేయడం దీని కార్యక్రమం. ఈ ప్రతిపాదన అమలైతే పంచాయితీల సంఖ్య దాదాపు 3 వ వంతు- 19 వేల నుంచి 12 వేలకు- తగ్గుతుంది.

అంటే ఒకమంచి ఏగ్రామం తనకు ఆ గ్రామం పరిపాలనను ఆగ్రామంలోనే

—కొరవ 7వ పేజీలో

"ప్రభవ" శుభాకాంక్షలతో



తల్పగిరి కాలనీలో మరియొక నూతన అవకాశము

కేవలం నెలకు రు. 500/-లు మాత్రమే వాయిదాల పద్ధతిలో చెల్లించి, సొంతగృహమును పొందుటకు నెల్లూరు పట్టణములో చక్కని అవకాశము. నెల్లూరు - మద్రాసు G.N.T. రోడ్డుకు కుడిప్రక్కన, ఆటో నగర్‌వద్ద, స్వామి అయ్యప్ప దేవాలయం సమీపమున టౌనుకు ఆనుకొని "లేఔట్" చేయడమైనది.

(1) 3⅓ అంకణములు (267 చ.గ.) ప్లాటులో 5½ అంకణములు (400 చ.అ.) సింగిల్ బెడ్‌రూం గృహం కేవలం రు. 55 000/- మాత్రమే.
(2) వాయిదాల పద్ధతిలో గృహము పొందగోరువారు ముందుగా రు. 15,000/- లు చెల్లించి మిగిలిన సొమ్ము నెలకు రు. 500/- లు చొప్పున 120 నెలలు చెల్లించవలెను.
(3) డ్రైనేజి, రోడ్డు, కరెంటు వసతులు కల్పించబడును. ప్రతిఇంటికి బావి త్రవ్వి నీటివసతి ఏర్పాటుచేయబడును.
(4) కేవలం ప్లాటు మాత్రమే కొనుగోలుచేయుటకుకూడా అవకాశము కలదు
(5) మొదటి గ్రూపులో చేరిన 50 మందికి 18 మాసములలో గృహనిర్మాణము పూర్తిచేయబడును.
(6) ప్లాటు కొనుగోలుచేయువారికి మొదటి వాయిదా రు. 5,000/- లు చెల్లించిన మిగిలిన సొమ్ము వాయిదాల పద్ధతిలో చెల్లించుటకు లోను ఏర్పాటు చేయబడును.
(7) ప్లాటు కొనుగోలు చేయువారు. రు. 500/- లు లేదా గృహనిర్మాణ స్కీములో చేరువారు రు 1000/ లు చొప్పున అడ్వాన్సు చెల్లించి వచ్చిన ప్లాటును వెంటనే రిజర్వుచేసుకొనవచ్చును.
(8) ప్రతి ఆదివారం ఉ. 10 గం నుండి 12-30 గం. వరకు స్థల సందర్శనము కొరకు మా ఆఫీసునుండి ఉచిత వాహన సౌకర్యము ఏర్పాటుచేయబడును

వివరములకు: ఫోన్: 6739

జె. ఎల్. నారాయణ & కంపెనీ, 14/291 ఊర్వశికాంప్లెక్స్, కాపువీధి, నెల్లూరు-524 001

BAJAJ AUTO Ltd., PUNE

ANNOUNCES TO
BAJAJ VEHICLE OWNERS

Company services and perfect repairs for your Vehicles by their expert Service Engineer for a short time in Nellore.

VENUE: PHONE : 6167

PRAMI AUTO

AUTHORISED DEALERS FOR BAJAJ AUTO VEHICLES

G N T ROAD, Vedayapalem,
NELLORE-524 004

Those who posess BAJAJ Vehicles are requested to utilise this rare opportunity and make your Vehicle perfect Road worthy

* Have Free Checkup and advice by BAJAJ Service Engineer with Free of Cost on every Saturday.
* To avoid rush please kindly take prior appointment.

ఎవరికి వీరం

స్వర్గీయ అదిశేషయ్య

నెల్లూరులో అందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తి అదిశేషయ్య.... ఆయన అందరిలాగా కాదు. అందరిలాగానే ఉంటారు. అందరిలాగే ఆయన అందరితో మాట్లాడతారు. అదిశేషయ్య అందరివాడు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆయన ముందుంటారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆయన ఆదుకుంటారు. ఆయన ఎవరినీ ఎప్పుడూ ఏమీ అడగలేదు. ఆయన ఎవరినీ ఏమీ ఆశించలేదు. ఆయన ఎవరినుంచీ ఏమీ ఆశించకుండా ఎవరికి ఏ సహాయం చేయాలా అని ఆలోచించేవారు. ఆయన ఎవరినీ ఏమీ అడగకుండా ఎవరికి ఏ సహాయం చేయగలరా అని ఆలోచించేవారు. ఆయన ఎవరినీ ఏమీ ఆశించ

జమీన్‌రైతు

నిజోద్దేశ్యం ఇదే!

మొదట్లో రద్దుల ప్రభుత్వంగా ప్రసిద్ధికెక్కింది తెలుగుదేశం ప్రభుత్వం. ఇప్పుడు మార్పుల ప్రభుత్వంగా పేరుపొందుతున్నది. ఏ ప్రభుత్వమైనా రద్దులు చేయకూడదని, మార్పులు గావించకూడదని ఎవ్వరూ అనరు. ఏదిచేసినా ఆలోచించి చేయాలి, అవసరమైతే చేయాలి; ప్రజోపకరమైతే చేయాలి; అంతేగాని మంచిచెడు విచక్షణ లేకుండా, అవసరానవసరాలతో నిమిత్తంలేకుండా ఒకవ్యక్తి గొప్పతనం కోసం, ఒకవ్యక్తి చిత్తచాపల్యంకోసం కాలం పరీక్షకునిలిచి, సువ్యవస్థితమైన, సుప్రతిష్ఠితమైన వ్యవస్థలను సమూలంగా మార్చడం మాత్రం సమర్థనీయము, సహనీయము కాదు.

పంచాయతీరాజ్ వ్యవస్థనే తీసుకోండి. అది ఒక రాష్ట్ర ప్రభుత్వమో, లేక ఒకరిద్దరు వ్యక్తులో రూపొందించిందికాదు; దేశస్థాయిలో పరిపాలనానుభవంగల ప్రజానాయకులతో కూడిన కమిటీ నియమింపబడి, ఆ కమిటీ దేశవ్యాప్తంగా పర్యటించి, అందరి అభిప్రాయాలు సేకరించి, ఆచరణయోగ్యమైనదిగా, అందరికీ ఆమోదయోగ్యమైనదిగా, గ్రామీణాభివృద్ధికి దోహదకరమయినదిగా సిఫారసు చేయబడి, అన్నిరాష్ట్రాలలో అమలుజరుపబడిన వ్యవస్థ పంచాయతీరాజ్! ప్రవేశపెట్టబడడమే కాదు పాతికేళ్ళనుండి విజయవంతంగా కొనసాగుతున్న వ్యవస్థ అది.

ప్రజలు అలవాటుపడిపోయిన అటువంటి వ్యవస్థను అస్తవ్యస్తం గావించింది తెలుగుదేశం ప్రభుత్వం. పేరులో మార్పుతప్ప రూపమంతా పాతదే. అంతేకాదు, 'ప్రజా' పరిషత్తులు, మండలులు అని పేరుపెట్టి పూర్వంవున్న అధికారాలు వూడబెరకబడ్డాయి. జిల్లా ప్రజలందరిచేత ఎన్నుకోబడే జిల్లా ప్రజాపరిషత్తు ఛైర్మన్ పదవి అలంకారప్రాయమే; కించిత్‌కూడా అధికారమున్నదికాదు! సమితులను చీల్చి, గ్రామాలను గందరగోళంగాచేర్చి మండలాలు ఏర్పాటు చేయడంతప్ప వాటికి ప్రత్యేకాధికారాలులేవు. వాటికి ఎన్నికలుకూడా జరిగిపోయాయి; ఇప్పుడు ప్రభుత్వదృష్టి పంచాయితీలమీద పడింది.

దశాబ్దాలుగాదు, శతాబ్దాలుగా వుంటున్న గ్రామ పంచాయతీలకుకూడా ఎసరుపెడుతున్నది తెలుగుదేశం ప్రభుత్వం. ఇక ఏగ్రామానికాగ్రామాన్ని ప్రత్యేక పంచాయితీగా వుంచరట; అసలు పంచాయితీ అనేపేరే వుండదు; కొన్నిగ్రామాలనుచేర్చి ఉపమండలాల పేరుతో ఏర్పాటుచేస్తారట. దీనివల్ల ఉపమండలాధిపతి గ్రామం మాత్రం అభివృద్ధిచెంది, తక్కిన గ్రామాలు నిరాదరింపబడే అవకాశం వుంటుంది. ఇటువంటిపరిస్థితి గ్రామాలమధ్య విద్వేషాన్ని రేకెత్తించి గ్రామాలను అశాంతిమయం గావిస్తాయి. ఇది ప్రమాదకరమయిన ప్రతిపాదన; గ్రామ స్వతంత్రాన్ని హరించే ప్రతిపాదన.

సహకార సంస్థలకు సంబంధించి 'సింగిల్ విండో' పద్ధతి చూడడానికి ఆదర్శంగానే వుంటుంది; ఆక్షేపణకు వీలులేకుండానే వుంటుంది; కాని దీనివల్ల ఆచరణలో అవినీతి కేంద్రీకృతం కావడమే కాకుండా, సభ్య సొసైటీ గ్రామాలమధ్య పరస్పర అపోహలు అవిశ్వాసం ద్వేషం, వైరం తలెత్తి అవి విఫలమైనా ఆశ్చర్యంలేదు. 'సింగిల్ విండో' లో కలపబడుతున్న సొసైటీలు ఒకదానికొకటి అనుకొనివున్నవికాదు; అందుబాటులో వున్నవికాదు; ఏవిధమయిన సంబంధము, సాన్నిహిత్యము వున్నవికాదు; మండల ప్రజాపరిషత్తులలో గ్రామాలను కలిపినట్లు ఈ సొసైటీలనుగూడా తమకు అనుకూలంగావుండేటట్లు కలిపింది. ప్రభుత్వం రేపు ఉపమండలాలలో కలిపే గ్రామాల విషయంలోకూడా ప్రభుత్వ విధానం, వైఖరి ఈవిధంగానే వుండబోతుంది.

సహకార రంగంలో 'సింగిల్ విండో' పద్ధతికాని; పంచాయతీ రంగంలో ఉపమండలాల ఏర్పాటుకాని ప్రజలకోసం, ప్రజాశ్రేయస్సుకోసం చేస్తున్న మార్పులుకాదు; గ్రామస్థాయి నుండి పైవరకు అన్ని సంస్థలను తన చేతపట్టుకొని తమపార్టీ పరిపాలనను శాశ్వతీకరించుకోవడమే ముఖ్యమంత్రి వుద్దేశ్యం. సహకార సంఘాల్లో పార్టీసభ్యులను విరివిగా చేర్పించమని ముఖ్యమంత్రి తెలుగుదేశంవారిని పురమాయించడంలోనే ప్రభుత్వ దురుద్దేశ్యం వెల్లడవుతుంది. స్వలాభంకోసం, పార్టీ ప్రయోజనంకోసం ముఖ్యమంత్రి రామారావు పరిపాలనావ్యవస్థను ఎలా అస్తవ్యస్తం గావిస్తున్నారో, ఛిన్నాభిన్నం చేస్తున్నారో ప్రజలు గమనించడం అవసరం.

జమీన్‌రైతు

2-4-1937

50 ఏళ్ల క్రితం ఈవారం

వితంతు వివాహంపై దాడి

గతనెల 21 తేది వెంకటగిరిలో బ్రాహ్మణ వైశ్య వితంతు వివాహం జరిగినపిదప సాయంకాలం 5 గంటలకు హరికథా కాలక్షేపము జరుగుచుండగా ఎన్నికలలో ఎస్టేటువారు ఆధారపడి యుండినవారు కొందరు దౌర్జన్యముగా కొమట్లుపెళ్లిపోయి ఎస్టేటువారు బయట కట్టియుండు పందిరి అరటి స్తంభములను తీసివేయవలసినదిగా ఆర్డినెన్సు గావించారని చెప్పారట. అందుపై పాతమువైశ్య సంఘము వారు తామే పందిరి అరటి స్తంభములను విప్పేశారట.

ఎస్టేటువారు యిలాటి పనులు చేయమని ఉత్తర్వులు చేయలేదని, దుండగీడులు వారుపేరుచెప్పి ఈపని చేశారని కొందరంటారు. ఇది నిజమైతే ఆ దౌర్జన్యం చేసినవారిపై ఎస్టేటువారు తగుచైన చర్య తీసుకోవలసివుంది. తమపేరుతో యిటువంటివి జరగకుండా తగిన కట్టుదిట్టం చేయవలసివుంది.

మంత్రులు-గవర్నరు

1937 ఏప్రిల్ 1 తేదినుండి అమలుచేసిన అనాటి శాసనచట్టంతో మంత్రులు, గవర్నరు మధ్య సంబంధాలపై ప్రొఫెసర్ కె. టి. షా వ్యాసంలో కొన్నిభాగాలు- మంత్రులు తోలుబొమ్మలు: చట్టప్రకారం గవర్నరుగారు ఇష్టపడితే మంత్రులు కేవలం తోలుబొమ్మలౌతారు. ప్రతి కార్యానికి కడపటి నిర్ణయానికి వచ్చేవారు గవర్నరే; ఆయనే చక్రవర్తిగారి ప్రతినిధిగా గవర్నమెంట్‌ను తనపేరుతో నడుపుతారు. అనేక విషయాలలో అతడు మంత్రుల సలహాలు కూడా వినవక్కరలేదు. అడిగినప్పటికైనా దానినతడు పాటింపవక్కరలేదు. ఇంక కొన్ని విషయాల్లో మంత్రులకు గొన్ని విషయాలు చెప్పుకుంటారు [illegible] "ఫాటిమీద వారావతి ప్రవర్తించినా"డనకతప్పదు!

నెల్లూరు మునిసిపాలిటీ

మునిసిపల్ ఎన్నికల గురుగురులు అప్పుడే బయల్దేరాయి. కాంగ్రెస్, మేకల మూలాన ఓటర్లిస్టులో విశ్వామిత్ర సృష్టి జరిగిపోయింది. ఘటాకుగా వుండినవార్తలే.

* * *

నెల్లూరులో హర్తాలు చిన్న జయప్రదంగా జరిగింది. బజారు, ట్రంకురోడ్డు, స్టోన్‌హౌస్‌పేట, నవాబుపేటలలోని అంగళ్ళు, కాఫీహోటళ్ళు, కిళ్ళీ అంగళ్ళు, అన్ని ఆఫీసులు అన్నీ మూసివేశారు. అందరు కొత్తఇండియా చట్టాన్ని నిరసిస్తున్నారని ఇందువల్ల విదితమైంది.

సుబాసుబోసు

క్షయరోగ సూచనలు

సుభాషచంద్రబోసుగారు ఎక్సురే పరీక్ష గావించబడిరి. ఊపిరి తిత్తియందు క్షయరోగ చిహ్నములు కన్పడలేదని ప్రకటించబడెను.

ప్రభుత్వాఫీసుల్లో పార్టీ సభలా?

నెల్లూరు పి. డబ్ల్యు. డి. ఆఫీసు తెలుగుదేశం పార్టీ ఆఫీసుగా మారిపోయిందా అని సందేహం కలుగుతోంది. లేకుంటే ఆఫీసు ఆవరణంలో తెలుగుదేశం కార్యకర్తల సభలు జరపడమేమిటి? భవనాలపై పచ్చజెండాలు రెపరెపలాడడమేమిటి?

30 తేది రాత్రి పి. డబ్ల్యు. డి. ఆఫీసులో తెలుగుదేశం కార్యకర్తల సమావేశం జరిగింది. మునిసిపల్, జి.ప్ర.ప. ఛైర్మన్లు, గెలిచిన కౌన్సిలర్లు, ఓడిన అభ్యర్థులు మాట్లాడారు. ఈ సభకోసం ఆఫీసులో పచ్చజెండాలతో అలంకరించారు. పసుపు పూలతో, లైట్లతో దేదీప్యమానంచేశారు. ఆదారినపోతూ చూసి, ఇక్కడ ఇంతపెద్ద తెలుగుదేశం పార్టీ ఆఫీసు ఎప్పుడు పెట్టారా అని సందేహం కలిగింది. తర్వాతగాని కలెక్టరుకు తెలిసిపోయాను-అది పి. డబ్ల్యు. డి. ఆఫీసని! పార్టీ సమావేశం ప్రభుత్వకార్యాలయాన్ని ఇట్లాదుర్వినియోగం చేయడం దారుణం. ఈ సభ పెట్టడానికి పార్టీవారిని ఎవరు అనుమతించారో, ఎట్లా యిచ్చారో తక్షణం దర్యాప్తుజరిపి, భవిష్యత్‌లో ఇటువంటివి జరగకుండా నివారించడం అవసరం.

నెల్లూరు -వులిమి రత్నాకరరెడ్డి
మునిసిపల్ కౌన్సిలర్.

మేము-మీరు

మీ వార్తలు ప్రచారంకాదు!

మండల ఎన్నికలముందు మీరుచేసిన ఓటర్ల మనోభావాల విశ్లేషణ కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వుద్దేశించినదని ఒక పాఠకుడు ఆరోపించడం (మార్చి, 27 తేది) సబబుగాలేదు. మీ పత్రికలో ఎన్నికల విశ్లేషణ చాలా విమర్శనాత్మకంగా వ్రాసినట్లుంది. నిజంగా "కాంగ్రెస్ వేవ్" తిరిగివచ్చిందా అన్పించేంత వాతావరణం అనాడు జిల్లాలో అలముకుని వుండింది. అన్నిపత్రికలూ అదేప్రకారం ఊహాగానాలుచేశాయి. కానీ అనుకున్నదొకటి, అయ్యింది ఒక్కటి.

మూరేళ్ల కాంగ్రెసు చరిత్రలో నెల్లూరు జిల్లావరకు జమీన్ రైతు చరిత్రకూడా ముడిపడివున్నందువల్ల, కాంగ్రెస్‌పట్ల సానుభూతితో, అభిమానంతో అనుకూల వార్తలు వ్రాశారు మీరు. పెద్ద పెద్ద పత్రికలు అధికారపార్టీకి బాకాలు వూదడంతో పోటీలు పడుతున్నప్పుడు, మొదటినుంచి ఒకే దృక్పథంతో, ఒకే అభిప్రాయంతో మీరు వుండడం నిజంగా అభినందించవలసిన విషయమే! జైఆంధ్ర ఉద్యమంలోకూడా మీరు ఇదే నిర్మొగమాటం, నిర్భయరీతిలో వ్యవహరించారు. ఈ రోజు మనకు కావలసింది నమ్మిన సత్యాన్ని నిర్భయంగా చాటిచెప్పగల జమీన్‌రైతువంటి పత్రికలే!

నెల్లూరు -బి. భవానిశంకర్.

ఏది "మిథ్య" కాదు?

ముఖ్యమంత్రి "కేంద్రం మిథ్య" అని పదేపదే ఒత్తి ఒత్తి పల్కుతునారు. కానీ అది ఎట్లా మిథ్య అయిందో, ఎందుకు మిథ్య అయిందో చెప్పేవారు లేరు!

'నేను' అనేవారు ఏర్పడాలంటే శరీరంలోని అన్ని అవయవాలు, మానవ

జనవాణి

లక్షణాలు వుండాలి. అవి లేకుంటే 'నేను' అనేది మిథ్య! అలే రాష్ట్రాలన్నీ కలిపి కేంద్రమౌతుంది; జిల్లాలన్నీ కలిస్తే రాష్ట్రమౌతుంది. అందువల్ల కేంద్రం మిథ్య అయితే రాష్ట్రమూ మిథ్యే! కేంద్రానికి ఎల్లలు లేవనడం మూర్ఖత్వం. ఎన్టీ రామారావు తన పిచ్చితనంతో తెలుగు ప్రజల పరువు తీయకూడదని విజ్ఞప్తి చేస్తున్నాము.

నెల్లూరు -ఎస్. రామారావు

గొప్ప తగ్గింపు ధరలు

CROWN TV

(Based on NEC Japan Technology)

క్రౌన్ కలర్ టి. వి. లు రు. *1000*/- తక్కువగా అహమ్మదాబాద్ ధరలకే మావద్ద లభించును.

MODEL	RATE
CT 701 DX	Rs. 8511/-
CT 701 MNR	Rs. 95o3/-
CT 701 M	Rs. 10464/-
CT 100. R	Rs- 10464/-

నెల్లూరుజిల్లా ఏకైక ఆథరైజ్డ్ సేల్స్ అండ్ సర్వీస్ డీలర్స్:

స్టీరియో సౌండ్స్

(ఇండియన్ బ్యాంక్ ఎదురుగా)

ట్రంకురోడ్డు (ఫోన్: 5428) నెల్లూరు-1

అనధికార డీలర్లవద్ద క్రౌన్ టి. వి.లు కొని మోసపోకండి

కొత్తభావాలు, పాతఅనుభవాల మధురోపహారం - 'స్వప్నహారం'

కవితంలో సంతరించిన అనేక అనుభవాలను పంచిందుకొని, అనేక భావాలను మదిలో పెంచిందుకొని, వాటి అందంగా కవితా ప్రాంగణంలోనికి అనుగడిపినవారు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు. ఒక దశాబ్దంలో ఇరమూడు గ్రంథాలను ప్రకటించిన కీర్తి వారిదే దక్కినది. స్వతంత్ర భావాలను, వరవ కవితలో ముక్తకాలుగా రచించబడిన వారి గ్రంథావళిలో, 'స్వప్నహారము' ఏడవ సంపుటము. ఇందు స్వప్నమాల, వేదు, వివిధలు, అనే మూడు భాగములు కలవు. స్వప్నమాలనే వారు 'ఉత్తల మంజరి' అన్నారు. ఒక విషయం వివిధ దృక్కోణాల్లో వింతవింతలుగా భావించబడి, వర్ణించబడినదో అది ఉత్తేజాలంకారమగును. నిద్రావస్థలో ఇవించేటి స్వప్నాన్ని కావ్యరీత్యాకాక, సాహిత్యపరంగా వివిధాలుగా భావించి విశ్లేషించారు శ్రీ రెడ్డిగారు. 74 కవితల్లో అలరారినవి. చమత్కారంతో వెలువారినవి.

> **గ్రంథ సమీక్ష**
>
> రచన:
> డా॥ బెజవాడ గోపాలరెడ్డి
> వెల: 8 రూపాయలు
> ప్రతులకు: ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్డు
> హైదరాబాదు
>
> సమీక్ష:
> శ్రీ సురభి నరసింహం

కాళిదాసుకు ఉపమాలంకారంవలె శ్రీ రెడ్డిగారికి ఉత్తేజాలంకారం అభిమాన పాత్రము. వీరి రచనలకు ఛందోనియమాలతో నిమిత్తంలేదు. భావసౌందర్యాన్ని ఎంతవరకు అభివ్యక్తించగలుగుతారో, అంతవరకూ వచనకవితలల్లుతారు. స్వప్నమాలలో కొన్ని కవితలు రెండు పంక్తుల్లోను, కొన్ని మూడు పంక్తుల్లోను, 4, 5, పంక్తుల్లోను రచించబడినవి.

మనిషి జీవితం జాగ్రత్, నిద్ర, స్వప్న, అవస్థలతో గడుస్తుంది. జాగ్రదవస్థలో పొందిన అనుభూతులు, స్వప్నావస్థలో మేలుకొంటాయి. సుందర దృశ్యాలను దర్శింపచేస్తాయి. మనం ఇంటో కన్నవి, విన్నవి, కననివి, కలలో దర్శిస్తాం. కల మధురానుభూతుల అల, స్వప్నానుభూతి కలగన్నవానికే తెలుస్తుంది. అది కవి

—కొరవ 11వ పేజీలో

కావలి మునిసిపాలిటీ బూతువారీ ఓట్లు వివరం

1
చెల్లిన ఓట్లు: 1014
పోటు వెంకటేశ్వరరావు (కాం) 551
షేక్ అబ్దుల్ రహిమాన్ (తెదే) 463

2
చెల్లినవి: 911
గోనుగుంట రామకృష్ణ (సి.పి.ఎం.) 411
దేగా నారాయణ (కాం) 384, సమాధి కోటేశ్వరరావు (బిజెపి) 116.

3
చెల్లినవి: 1046
కోవంకి మాలకొండయ్య (తెదే) 600
సమాధి మోహన్ (కాం) 446

4
చెల్లినవి: 1144
పల్లూరు రామమూర్తి (కాం) 572
పీటల ప్రసాదరావు (తెదే) 572
(టాస్‌లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం)

5
చెల్లినవి: 1055
టి. దశరథరామయ్య (తెదే) 681
బి. శ్రీనివాసరావు (కాం) 374

6
చెల్లినవి: 826
ఐ. శ్రీనివాసులు (కాం) 501
షేక్ ఖాదర్‌హుస్సేన్ (తెదే) 325

7
చెల్లినవి: 843
జనాయత హుస్సేన్ (కాం) 403, షరీఫ్ గాలేబా (సి పి ఎం) 368; బి. రంగనాథరావు (బిజెపి) 68; జి. సురేష్ కుమార్ (స్వ) 4.

8
చెల్లినవి: 820
అక్కిరాజు నాగేశ్వరరావు (కాం) 422
చినకొండయ్య (తెదే) 344; మేడికొండ సుకుమార్ (జ) 54

9
చెల్లినవి: 1081
పొన్నా కోదండం (తెదే) 505
సెట్టిపల్లి తిరిపాలు (కాం) 481; ఎల్లంటి కుమార్ (స్వ) 95.

10
చెల్లినవి: 871
దేపూరు తిరుపాలు (కాం) 369
డి. రామయ్య (తెదే) 251; దేపూరు కొండయ్య (స్వ) 204; డి. హజరత్తయ్య (స్వ) 47

11
చెల్లినవి: 823
బి. జయమ్మ (తెదే) 448
జి. ఆదిలక్ష్మమ్మ (కాం) 315;
పి. విజయలక్ష్మి (జ) 60;

12
చెల్లినవి: 593
కె. ప్రతాప్ (కాం): 308
కట్రెడ్ల జయపాల్ (స్వ) 195
వై. శ్రీనివాసులు (తెదే) 90

13
చెల్లినవి: 982
షేక్ రంతుల్లా (కాం) 532
షరీఫ్ హుస్సేన్‌ఖాన్ (తెదే) 380
షరీఫ్ అయూబ్‌ఖాన్ (స్వ 70)

14
చెల్లినవి: 750
కలికి శ్రీనివాసులురెడ్డి (కాం) 371
కె. నాగరాజు (స్వ) 167; బి. శేషయ్య (తెదే) 114; ఎ. రాధాకృష్ణయ్య (స్వ) 96; కె. నరసింహం (స్వ) 2

15
చెల్లినవి: 820
పి. కృష్ణమూర్తి (తెదే): 324
కె. వెంకటసుబ్బారెడ్డి (కాం) 306
ఏ. శేషుప్రసాద్ (బి జె పి) 190

16
చెల్లినవి: 1033
గ్రంధి యానాదిసెట్టి (కాం): 695
యక్కల రామప్రసాద్ (తెదే) 266; యక్కల వెంకటేశ్వర్లు (బిజెపి) 51; పి. బాబూరావు (స్వ) 21.

17
చెల్లినవి: 899
తన్నీరు మస్తానయ్య (తెదే) 569
జమ్మా పిచయ్య (కాం) 330

18
చెల్లినవి: 1107
వేరెళ్ళ ధనలక్ష్మి (తెదే) 685
యస్. శ్యామల (కాం) 288, యం. రాజమ్మ (స్వ) 134.

—కొరవ 10వ పేజీలో

బందరు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

ఒ. ఎస్. నం. 47/80 — ఇ. పి. నం. 16/85

రేవతి రాధాకృష్ణమూర్తి —డి.హో.

గంధం గోపాలకృష్ణమూర్తి —జె.డి.ఆర్.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తులు పై కోర్టువారి వల్ల తేది 1-6-87 ఉదయం 10-30 గం॥ లగాయతు బహిరంగముగా వేలం వేయబడును.

కృష్ణా డిస్ట్రిక్టు కవుతరం సబ్-రిజిష్ట్రారువారి యిలాకా బందరు తాలూకా పద్దమున్నారు గ్రామములో యున్నటువంటిన్ని, ఈ నంబరు జె. డి. ఆర్.కు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు కలిగినటువంటిన్ని ఈ నంబరు డిక్రీ బాకీ క్రిందకు జప్తు అయినటువంటిన్ని వేలం కావలసి వటునంటిన్ని స్థిరాస్తి వైనం ఆర్. ఎస్. నం 482/1 య. 4-18 టు అనగా 1.692 హెక్టార్ల శేరీ పల్లం భూమికి హద్దులు:

తూర్పు ఆదపా భిక్షంగారి భూమి, దక్షిణం పంట బోదె పడమర గంధం సూర్యకాంతమ్మ ఉత్తరం పి. డబ్ల్యు. డి కాల్వ ఈ హద్దుల మధ్య వుండుయున య. 4-18 టు అనగా 1.692 హెక్టార్ల శేరీ పల్ల భూమి వాటి కిమ్మత్తులు రు. 5000/-లు జె.డి.ఆర్ కు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు కలిగియున్నది.

శిస్తు యకరము 1-కి రు. 32/-లు చొప్పున

1) ఇ.సి. దాఖలా 1వ ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 18-5-70 తేదిన రు 500/-లు గంధం పాండురంగరావుగారు గవర్నమెంటువారి వద్ద నెల 1-కి నూటికి రు. 6 శాతం చొప్పున 5 సంవత్సరములలో తీర్చే లాగున అగ్రికల్చర్ లోను అయివున్నది. సదరు లోను తీరిపోయినది గనుక లోబడవలసినవసరంలేదు.

2) ఇ.సి. దాఖలా 2వ ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 18-5-70 తేసిన గంధం పాండురంగారావుగారు గవర్నమెంటువద్ద పై లోను బాకీ హామీగా ఈ జప్తు ఆస్తి ఇవ్వబడినది. కావున సదరు లోను తీరిపోయినది కావున లోబడవలసినవసరంలేదు.

3) ఇ.సి. దాఖలా 3వ ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 18-1-72 తేదిన పెదన గ్రామంలోగల పద్దమున్నారు సహకార భూమి తనఖా బ్యాంకు వారివద్ద రు. 5000/-లు అప్పు పుచ్చుకొని అందుకు 100 కి సంవత్సరమునకు రు. 9/-లు చొప్పున సాలు 1 కి రు. 833-95 పైసలు చొప్పున తీర్చేలాగున గంధం గోపాలకృష్ణమూర్తి వగైరాలు అస్వాధీనపు తనఖా దస్తావేజు వ్రాయించి యిచ్చినారు. సదరు తనఖా తీరిపోయినది. కావున లోబడవలసినవసరంలేదు.

4) ఇ.సి. దాఖలా 4వ ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 12-1-76 తేదిన పద్దమున్నారు సకలార్థ సహకార పరపతి సంఘం వారివద్ద గంధం గోపాలకృష్ణమూర్తి రు. 3500/-లు అప్పు పుచ్చుకొని అస్వాధీనపు తనఖా దస్తావేజు వ్రాయించి యిచ్చినారు. సదరు తనఖా తీరిపోయినది కావున లోబడవలసినవసరంలేదు.

5) ఇ.సి. దాఖలా 5వ ఎంట్రీ 14-6-77 తేదిన పద్దమున్నారు సకలార్థ సహకార పరపతి సంఘం వారివద్ద గంధం గోపాలకృష్ణమూర్తి రు. 8000/-లు అప్పు పుచ్చుకొని అస్వాధీనపు తనఖా దస్తావేజు వ్రాయించి ఇచ్చినారు సదరు తనఖా తీరిపోయినది. కావున లోబడవలసినవసరం లేదు.

6) ఇ. సి. దాఖలా 6వ ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 24-4-82 తేదిన తెందు వెంకటేశ్వరరావుగారి పేర గంధం గోపాలకృష్ణమూర్తిగారు రు. 18200/-లు జప్తు షెడ్యూలు దాఖలా ఆస్తిలో య 4-18 లో య 3-00 లు దాన సెటిల్‌మెంటు దస్తావేజు వ్రాయించి యిచ్చినట్లు కనబడుచున్నది. సదరు దస్తావేజు ఈ జె.డి ఆర్, లాలోచిగాను, బినామీగాను డిక్రీలు ఎగవేయవలెననే దురుద్దేశ్యముతో వ్రాసిన దస్తావేజు కావున సదరు దస్తావేజులోని అంశములు చెల్లనేరవు.

7) ఇ.సి. దాఖలా 7వ ఎంట్రీ ఆర్.ఎస్. నం. 482/2 య 0-89 సెంట్లు పెదనలో గల పద్దమున్నారు లాండ్ మార్టుగేజ్ బ్యాంకువారివద్ద రు. 6000/-లు అప్పు తీసుకొని సదరు మొత్తమునకు సంవత్సరము 1 కి నూటికి రు. 12-50 పైసలు చొప్పున వడ్డీతో సాలు 1 కి రు. 1480-08 పైసలు చొప్పున 6+6 సంవత్సరములలో తీర్చే ఈ జె డి. ఆర్. ఆతని సోదరుడు అయిన గంధం పాండురంగారావు వగైరాలు ఏకస్తుతై వ్రాయించి యిచ్చిన అస్వాధీనపు తనఖా దస్తావేజు అయి వున్నది. సదరు తనఖా ఈ జప్తు ఆస్తికి సంబంధించినది కాదు.

8) ఇ. సి. దాఖలా 8వ ఎంట్రీ ఈ జె డి. ఆర్. పద్దమున్నారు ప్రాథమిక అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీ వారివద్ద 20-5-82 తేదిన రు. 12000/-లు అప్పు పుచ్చుకొని సదరు ఆర్. ఎస్. నం. 483/1 ఆస్తిని తనఖా యుంచినాడు కావున సదరు తనఖా తీరిపోలేదు. కావున లోబడి వేలం కావలయును.

9) ఇ. సి. దాఖలా 9వ ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 3-9-69 తేది ఈ జె. డి. ఆర్, గవర్నమెంటువారివద్ద రు. 900/-లు అప్పు పుచ్చుకొని అందుకు నూటికి సంవత్సరమునకు 6 శాతం చొప్పున వడ్డీతో 5 సంవత్సరములలో తిరుమావించేలాగున అగ్రికల్చర్ లోను దస్తావేజు అయి వున్నది. సదరు లోను తీరిపోయినది లోబడవలసినవసరంలేదు.

10) ఇ.సి. దాఖలా 10 ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 3-9-69 తేదిన ఈ జె.డి ఆర్. గవర్నమెంటువారివద్ద రు 900/-లు అప్పు పుచ్చుకొని అందుకు నూటికి సాలు 1 కి 6 శాతం చొప్పున వడ్డీతో 5 సంవత్సరములలో తిరుమావించేలాగున అగ్రికల్చరల్ లోను దస్తావేజు అయివున్నది సదరు లోను తీరిపోయినది. కావున లోబడవలసినవసరంలేదు.

11) ఇ.సి. దాఖలా 1వ ఎంట్రీ ఆర్. ఎస్. నం. 482/2 య 0-89 టు ఆస్తిని గంధం పాండురంగారావుగారి సోదరుడు అయిన ఈ జె డి ఆర్. ఏకస్తుతై 16-10-84 తేదిన పెదనలో గల పద్దమున్నారు సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకువారి వద్ద రు. 5200/-లు అప్పు తీసుకొని సాలు 1 కి నూటికి రు. 12-50 పైసలు చొప్పున వడ్డీతో సంవత్సరమునకు రు 1730-09 పైసలు చొప్పున తీర్చేలాగున అస్వాధీనపు తనఖా దస్తావేజు వ్రాయించి యిచ్చినారు. సదరు ఆస్తి ఈ జప్తుకు సంబంధంలేదు.

పి. సీతారామారావు
డి.హో. తరపు అడ్వకేటు

శాసనసభ్యులున్న చోట్లకాంగ్రెస్ ఓట్లు తగ్గాయి!

జిల్లా మంత్రి ప్రకాశం పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిపెట్టి కొద్ది రోజుల క్రితమే ఈ ఓటమికి కారణాలేమిటి, భవిష్యత్తులో పార్టీని పటిష్టం గావించడం ఎలాగో తెలుసుకోవడానికి రక్షణ కోసమే అని జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు కూడా చమత్కరించారని ఎన్నిక ఫలితాలసరళిని పర్యవేక్షించిన మీదట నిర్ధారణకు వచ్చాము. ఇవన్నీ పంతొమ్మిదివందల అరవై ఎనిమిది మంత్రిగారి ఆధిపత్యానికి ఆనవాలు అని అప్పట్లో వ్యాఖ్యానించారు; ఇప్పటి మన్నారెడ్డి తన గుప్పెట్లో వుండడం లేదు; కాని జిల్లా కాంగ్రెస్ కార్యవర్గాన్ని కూడా చమత్కారమ

నెల్లూరు గుసగుసలు

విహంగ వీక్షకుడు

రెవెన్యూమంత్రి రెండువారాల మకాం!

జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికల విజయోత్సాహం కాబోలు - రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఏప్రెల్ నెలంతా నెల్లూరు జిల్లాలోనే మకాం చేస్తున్నారు. 7 తేది ఉదయం వస్తున్నారు 23 తేది వరకు గ్రామ గ్రామం తిరుగుతారట. ఈ రెండువారాలు రాష్ట్ర సచివాలయం నెల్లూరు! ఆర్ అండ్ బి అతిథిగృహానికి జరలికేస్తే పోలేదా!

ప్రమాణ స్వీకారాలలో అపశృతులు

మున్సిపాలిటీల ప్రమాణ స్వీకారోత్సవాల ముహూర్త నిర్ణయం బాగున్నట్టు లేదు. జిల్లాలోని మూడూ అపశృతుల తోనే ప్రారంభమైనాయి.

నెల్లూరులో ఛేర్మన్ శ్రీ టి రమేష్ రెడ్డిచేత కలెక్టర్ శ్రీ జన్నత్‌హుసేన్ ప్రమాణపత్రం చదివించారు. ఆఫీసు ఆవరణంలో జనం ముందు జరిగేటి ఉత్సవం కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం మొదలు కాబోయేముందు, శ్రీ ఉదయగిరి నరసింహులుగౌడ్ అనవసర వివాదం సృష్టించి, అనేదర్శ ఉద్రేకం ప్రదర్శించడంతో కలెక్టర్ ఖిన్నుడై సభనుండి లేచి వెళ్ళిపోయారు. ఛేర్మన్ ఆ తంతు ముగించటానికి యత్నించినా సాఫీగా జరగలేదు. నాలుగులైన్ల ప్రమాణపత్రం చదవటానికి కొన్ని లక్షలు పడిన పాట్లు చూస్తే వీరా మన ప్రతినిధులని సిగ్గు కల్గింది. కాంగ్రెస్ కౌన్సిలర్లు 16 మంది మాత్రం మూకుమ్మడిగా చదివి స్వీకరించారు.

ఆ సాయంత్రమే రమేష్‌రెడ్డి పత్రికల వారిని పిల్చి, చేపట్టిన పదవికి గౌరవం



రమేష్‌రెడ్డి చేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న కలెక్టర్ జన్నత్ హుస్సేన్

చేకూరుస్తానని చెప్పారు. ఫిర్యాదుల సెల్ ప్రారంభించి ప్రజల సమస్యల పరిష్కారం త్వరితగతిన జరిగేట్లు చూస్తానన్నారు.

కావలిలో ప్రతిపక్షనాయకులు, తెలుగుదేశం, సి. పి. ఎం. కౌన్సిలర్లు ప్రజలఎదట ప్రమాణాలు స్వీకరిస్తే, కాంగ్రెసువారులు పేచీపెట్టుకొని కౌన్సిల్ హాల్‌లో ఆ 'తంతు' పూర్తిచేశారు. గూడూరులో శ్రీమతి పద్మావతి ప్రమాణ స్వీకారోత్సవానికి [illegible] వచ్చాయిగాని, అధికారుల సమయ స్ఫూర్తివల్ల సాఫీగా జరిగిపోయింది.

వైస్ ఛేర్మన్లు

నెల్లూరు మునిసిపల్ వైస్ ఛేర్మన్‌గా 3 తేది ఉదయం శ్రీ పట్టా బలరామరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ చిరుపదవైనా తమ చెప్పుచేతలలో వుండేవారికి రాకపోతుందా అన్న ఆశతో వుండిన ఆనంవారికి నిరాశే మిగిలింది. మార్క్సిస్టులుకూడా పెద్ద ప్రయత్నం చేయకు ఫలించలేదు. కాంగ్రెస్ కౌన్సిలర్లు [illegible] వున్నారు.

* * *

కావలి వైస్‌ఛేర్మన్‌గా తదితర కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గ్రంధి యానాదిశెట్టి మూడు ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు. ఆయనకు 17 ఓట్లు రాగా, ఆయనతో పోటీచేసిన తె. దే. అభ్యర్థిని శ్రీమతి ధనలక్ష్మికి 14 ఓట్లు వచ్చాయి.

* * *

గూడూరులో స్వతంత్ర అభ్యర్థి ఎం. మోహనరెడ్డి పత్రపక్షాల సహకారంతో గెల్చారు.

జి. ప. లో ఏ. సి.

జిల్లా ప్రజాపరిషత్ ఛేర్మన్ గదిని కూడా, సమావేశ మందిరంకూడా ఎయిర్ కండిషన్డ్ చేశారు. సభ్యుల ఉద్రేకాల్ని శీతలమైన గాలితో చల్లారదామనేమో!

మండలాధీశుల విరహావస్థ

తాళికట్టడం పూర్తయినా, శోభనానికి పిలుపురాని పెండ్లికొడుకులవలె విరహాగ్నితో వేగిపోతున్నారు-మండలాధీశులు. ఎన్నికలు జరిగి ఇన్నిరోజులైనా వారికి పదవి చేపట్టే ప్రాప్తం లేకపోయింది.

మండలాల స్వరూప స్వభావాలపై ప్రభుత్వానికి ఇంకా ఒక స్పష్టమైన అవగాహన లేకపోవడమే ఈ అనిశ్చిత స్థితికి కారణం. జి. ప్ర. ప. ఛేర్మన్ పరిస్థితి కూడా అంతే!

గ్రిద్దలూరు హత్య

రాపూరు తాలూకా గిద్దలూరులో రామిరెడ్డి కృష్ణారెడ్డి (సంగ్రపాటి) అనే 40 ఏళ్ల లోపు రైతు 25 తేది రాత్రి పొలంలో పడుకొనివుండగా దారుణంగా హత్య గావింపబడ్డాడు. హంతకులు అతని రెండుకళ్ళు పొడిచివేసి, గొంతుపిసికి చంపి, తిరిగా మంచంమీద తెచ్చి పడవేసి దుప్పటికప్పి పోయారట.

కృష్ణారెడ్డికి తెలిసిన శత్రువులెవ్వరూ లేరని, హత్యగావించ బడవలసిన వైషమ్యాలుకూడా లేవని అంటారు. అతనికి తల్లి, భార్య, ఒక కుమార్తె వున్నారు. అతని అత్తగారిపూరు రాజంపేటతాలూకా దర్గాంపేట.

ఈ సందర్భంలో పొలంలో వున్న ఒక్కడు యానాదులను, గ్రామంలో మరొకరిని సైదాపురం పోలీస్ కస్టడీలో కి తీసుకున్నట్లుంది.

శివయ్యగారి యజ్ఞం

తెలుగుగంగ [illegible] కర్త, సాహితీ పిపాసువు శ్రీ కేసరి వెంకట శివయ్యగారు 1 తేది నుండి టవున్ హాలులో శ్రీ వాల్మీకి రామాయణ సప్తాహ యజ్ఞం జరుపుతున్నారు; అది 7 తేది వరకు వుంటుంది. అరుదైన అవకాశం; వృధాగా పోగొట్టుకోకండి!

డి పి ఆర్ ఓ

నెల్లూరు డి పి ఆర్ ఓ శ్రీ వై. వి. రత్నం గుంటూరుకు బదిలీఅయ్యారు. ఆయన స్థానంలో శ్రీ విఠల్‌రావు వచ్చి ఛార్జి తీసుకున్నారు.

డి పి ఆర్ ఓ పోస్టు తరువాత ఖాళీ దున పెళ్లిపోయినవారు వెంకటరత్నం; విఠల్‌రావుగారేమిచేస్తారో చూడాలి!

డాక్టర్ కమల దావు-పోలీసు దర్యాప్తు

పార్లమెంటులో అనుమానాస్పద పరిస్థితులలో, అత్తగారింటిలో చనిపోయిన డాక్టర్ కమల కేసుపై పోలీసు దర్యాప్తు చేపట్టింది. ఆమె భర్త, అత్త తదితరులు యాంటిసిపేటరీ బెయిల్‌కోసం ప్రయత్నిస్తున్నారట.

ఇంజనీర్ల సస్పెన్షన్

గూడూరు డివిజన్ రోడ్లు భవనాల శాఖలో దాదాపు కోటిరూపాయల స్టీలు గుటకాయస్వాహా ఆరోపణంపై ముగ్గురు ఇంజనీర్లను సస్పెండ్‌చేశారు. విజిలెన్స్ శాఖ దర్యాప్తు జరుగుతూంది.

తిమింగలం వంటి ఉన్నతాధికారి ఈ పిలచేపలను రక్షించటానికి ప్రయత్నిస్తున్నారుట; పోలీసు లూ, పారాహుషార్!

గ్రంథావిష్కరణ

ప్రముఖ న్యాయవాది శ్రీ పి వి. రమణారెడ్డి రచించిన "వ్యాసలహరి" గ్రంధావిష్కరణ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవైస్‌ఛాన్సలర్ డాక్టర్ జి ఎన రెడ్డి చేతులమీదుగా 9 తేది సాయంత్రం టౌనుహాలులో జరుగుతుంది.

నెల్లూరు బజారు

మొలగొలుకు	(పాతవి)	1750-00
,,	(కొత్తవి)	1400-00
ఐ. ఆర్. 20		1400 00
సన్నాలు		1380-00
పెసలు	పుట్టి	225-00
మినుములు	,,	230-00
వేరుశెనగకాయ 10 కి.		55-00

(పుట్టి పసుపు రూ 2500-00

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నెల్లూరు టౌన బ్రాంచి - నెల్లూరు.

బంగారు వేలం ప్రకటన

దిగువ తెలుపబడిన నంబర్లుగల బంగారు నగలు 8-4-87, 9-4-87 మరియు 10-4-87వ తేదీలలో సాయంత్రం 4 గంటలకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, నెల్లూరు టౌన శాఖ కార్యాలయ ఆవరణలో బహిరంగముగా వేలము వేయబడును. కావున వేలములో పాల్గొనదలచినవారు వచ్చి పాల్గొనవచ్చును. ఇతర వివరములకు క్రింది చిరునామా ప్రకారము వచ్చి తెలుసుకోండి. వేలము ఎలాంటి కారణములు తెలుపకుండ తిరస్కరించుటకును, మరియు వేలము తేది వాయిదా వేయుటకును బ్యాంకువారికి సర్వ హక్కులు గలవు.

AG. Gold Loans
13/162. 165, 182, 279, 288, 492, 14/260
270, 403, 573, 596, 15/84, 85, 172. 197
220. 359, 381, 474, 563, 657, 668, 671
686, 706, 742, 837, 863, 961, 981, 1038
1050, 1066, 1090. 1124, 1135, 1194, 1370
1410, 1414, 1572, 1606 1638, 1671, 1707
16/41.

PGL 13/209-A, 453, 15/25, 122, 179, 403, 485, 578,

-బ్రాంచి మేనేజరు.

కోకిలమ్మ గూటిలో కమ్మని తందూరి వంటకాల ఘుమఘుమలు

కమ్మగా పాడడం
కోకిలమ్మ పిలక్షణైతే
కమ్మగా వండడం
కోకిలాబార్ సలక్షణం
మాంసాహార రుచుల మధురిమను
ఇప్పటివరకు నెల్లూరీయులకు
రుచి చూపించాము -
తందూరి వంటకాల మాధుర్యాన్ని
ఇకనుంచి అందిస్తాం!

కోకిల బార్
రూఫ్ గార్డెన్‌లో
'తందూరి మహల్'
త్వరలో ప్రారంభం

కోకిల బార్ & రెస్టారెంట్
(చిన్ని ఇంటర్ నేషనల్ హోటల్ ఆవరణం)
శ్రీనివాస అగ్రహారం - నెల్లూరు-524 001

KOKILA A/C
BAR & RESTAURANT

కాంగ్రెస్ ఓట్లు (5వ పేజీ కొరకు)

ఆమాయకుడివలె అనవసరంగా ఆశాంతి వేగు ఎదిపిస్తుంది. కాని విధి లిఖితం వంటిది ఇట్టిదిరకం తెలిపిన సమాధానం ఇది.

* * *

ఆ మధ్యంతర ప్రజాపతినిధుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు వచ్చిన ఓట్లను, 1985 లో అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ కానవరపు వచ్చిన ఓట్లతో పోల్చినట్లే, కాంగ్రెస్ కానవరపు లేవి లోట్లకంటే, కాంగ్రెస్ ఎం. పిలో, ఎ. ఇప్పు మంత్రాలలో కాంగ్రెస్ బలం తగ్గి వేట్లు తెలుతుంది.

తెలుగు నియోజకవర్గంలో 1985లో కాంగ్రెస్ అభ్యర్థి కె. వి. మధ్యాహ్నరెడ్డి 47,074 ఓట్లు రా గా, తెలుగుదేశం అభ్యర్థి రమేష్‌బాబు44,086కవచ్చాయి. ఇప్పుడు మునిసిపల్ ఛైర్మన్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి 42,215 ఓట్లు రాగా, తెలుగుదేశం అభ్యర్థికి 48,758 వచ్చాయి. కానవరప ఎన్నికలో దాదాపు మూడువేల ఓట్లు మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం పొందగా, మునిసిపల్ ఎన్నికలలో 6,543 ఓట్లతో ఓడిపోయారు. అంటే రెండేళ్ళలో తెలుగులో కాంగ్రెస్ మూడువ్రతేల మంది ఓటర్ల బలాన్ని కోల్పోయిందనుకోవాలి.

అట్లూరులో కానవరపకు తెలుగుదేశం అభ్యర్థికేదు; తెలుగుదేశంతరఫున డి. జె. పి. అభ్యర్థిగా వెంకయ్యనాయుడు గారు పోటీచేశారు. అట్లూరు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మందరరామారెడ్డికి 48 105 ఓట్లురాగా, వెంకయ్యనాయుడికి 45 275 వచ్చాయి. ఇప్పుడు అట్లూరు నియోజకవర్గంలోని మండలాలన్నిటిలో కాంగ్రెస్ అభ్యర్థులకు 38,824 ఓట్లురాగా; తెలుగుదేశం అభ్యర్థులకు 43 598 వచ్చాయి, అంటే కానవరప ఎన్నికలో 830 ఓట్లు మెజారిటి వచ్చిచి చోగలిగిన కాంగ్రెస్, మండల ఎన్నికలలో 8772 ఓట్లు కోల్పోయిందన్నమాట. కానవరప ఎన్నికలో వి. జె. పి. - తెలుగుదేశం వైపక్యంగా వుంటివాయి; అట్లూరు చిలిపోయి పోటీ చేసుకున్నాయనేది అట్లూర గమనార్హం.

ఆరయగిరి నియోజకవర్గంలో వి. జె. పి. వాయకులు ఆశించిన స్థాయిలో వ్యతిరేకత్వంగా పోటిచేసిన విజయరామరెడ్డి- తెలుగుదేశం అభ్యర్థి రంగంలో వరసింహంగార్లకంటే కలిసివచ్చిన ఓట్ల శాతం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ
విక్రమసింహ పురియా
డివిజనల్ మేనేజరువారి కార్యాలయం, నెల్లూరు

రెండరు నోటీసు

నెల్లూరు డివిజన్‌లో ఈ దిగువ పేర్కొన్న ఐదు స్టేషన్‌లలో ఈక్రింది తెలియజేసిన సర్వీసు కాంట్రాక్టు నిర్వహణకు ఆసక్తిగల స్థిరమైన తత్త్వం కలిగిన రెండర్లను కోరుచున్నది.

నెం.	బస్సు స్టేషను పేరు	ధరావత్తు
1)	నెల్లూరు	7000/-
2)	కావలి	5000/-
3)	గూడూరు	4000/-

సర్వీసు కాంట్రాక్టుల నిబంధనలు క్లుప్తంగా ఈ క్రింది విధముగా వివరించబడినవి.

1) స్టాటుపారండం, పాసింజర్ వెయిటింగు హాలు, బస్ యార్డు మొదలగు అంతర్భాగంలో వున్న ఆఫీసు రూములు రోజంతా (పగలు రాత్రి తేడా) వూడ్చి శుభ్రముచేయుట.

2) రాత్రిపూట రూములు గుట్టు గుడిగి శుభ్రముచేయుట పాసింజరు వెయిటింగ్ హాలును తడిగుడ్డపెట్టి తుడుచుట శుభ్రము చేయుట

3) పేద, కపటం రెట్టింపు మరకలు, తుక్కాగితాలు ఇతర చెత్తా చెదారం ఏ వేడుకలైన

4) స్టేషనులోగం ఫర్నీచరు ఇతర సామగ్రి మంచినీటి కొళాయిలు ఫ్లాన్లు, ఎలక్ట్రికల్ ఫిటింగ్స్, పాసింజరు సీట్లు, పక్కిరు మొదలైనవాటిని శుభ్రపరుచుట, తదితర నిర్వహణ ఉదయం 4 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల లోపల నిర్ణీత వ్యవధిలో నిర్వహించాలి శుభ్రపర్చేందుకు అవసరమైన చీపుళ్లు బ్రష్‌లు తట్టలు, గంపలు, డిటర్జెంట్లు ఇతర శుభ్రపర్చే రసాయనిక మరియు అనుమతించిన రకములు కాంట్రాక్టరే తన స్వంతఖర్చులతో సేకరించుకోవలెను లైసెన్సుదారుడే తన స్వంతఖర్చులతో సేకరించుకొనవలెను లైసెన్సుదారుడు వూడ్చి శుభ్రపర్చిన చెత్తా చెదారమును లైసెన్సుదారుడే తొలగించి దూరంగా తీసుకొని వెళ్ళి పారవేయవలెను.

మరకలు విజంధనము లేనిపైనము వుల్లంఘించినపుడు లైసెన్సు దారుడు ఏ విధమైనా చేయుటకోసోయినపుడు అపరాధము విధింపబడును. అనారోగ్య పరిస్థితులకు దారితీసినట్లు త్రుటులు ఏదైనా ఫిర్యాదులు చేస్తే అట్టి సందర్భములోనూ వారిపై అపరాధమును విధింపబడును. కాంట్రాక్టరు ఇచ్చిన ప్రతిఫలం నుండి ఈ అపరాధ రుసుం మినహాయించబడును. పునరావృతం ఘటనలు మరియు లైసెన్సుదారుడు వారికి తగిన యాజమాన్యం నిర్వహించుటకు వీలుగా,

పరభాషా చిత్రాలకై తెలుగు నిర్మాతల పోటీలు!

మద్రాసులో విడుదలైన ప్రతిచిత్రాన్ని నిర్మాతలు మొదటిరోజునచేచూసేస్తున్నారు. బాగుంటే దాని హక్కులను కొని, తెలుగులో పునర్నిర్మించవచ్చన్న తెలుగు నిర్మాతల ఆశ తెలుసుకున్న తమిళ నిర్మాతలు హక్కులు విక్రయించడానికి విపరీతమైన ధరలు చెప్తున్నారు.

మా మద్రాసు ప్రతినిధి

మరికొందరు నిర్మాతలు బెంగళూరుకు వెళ్ళి కన్నడ చిత్రాలను, కేరళకు వెళ్ళి మలయాళ చిత్రాలను చూసేస్తున్నారు. ఇంత అవసరమేమొచ్చిందంటే రీమేక్ చిత్రాలకు కథగురించి రచయితలతో చర్చించవలసిన అవసరంలేకుండా మక్కీకిమక్కీగా తీసేయవచ్చు. స్క్రిప్టు ఫుల్లుంలో కాలయాపన, ఖర్చులు వుండవు. అందుకే నిర్మాతలు ఇతర భాషాచిత్రాలు కొనుగోలు చేయడానికి ఒకరిమీద ఒకరు పోటీ పడుతున్నారు.

అప్పుడొక చిత్రానికి 60 లక్షలనుంచి కోటిరూపాయలదాకా వ్యయమవుతోంది. భారీచిత్రాలబడ్జెట్ కోటిన్నరకూడా దాటుతోంది. ఇంత మొత్తాన్ని మహరాష్ట్రంలో మరేపరిశ్రమమీదపెట్టినా ఆశ్యర్థిక లాభా లొస్తాయి. ఎంతోమందికి జీవనోపాధి కల్పించినట్టుకూడా అవుతుంది.

